# కన్నీటి బొట్లు

## రంజన్




సుదర్శనం ఆఫీసు గదిలోకి అడుగు పెట్టే సరికి గదంతా నిశ్శబ్దం ఆవరించుకొని ఉంది. వాతావరణాన్ని బట్టి అప్పటికే ఆఫీసరుగారు వచ్చేశారని గ్రహించ గలిగాడు. ఏదో శుభవార్త తన తోటిగుమాస్తాలచెవుల్లో వేగిరంగా పడెయ్యాలని యెంతో ఆత్రుతతో వచ్చిన సుదర్శనం పని 'పొంగ బోతున్న పాలలో నీరు చిలకరించి' నట్లయింది. నిట్టూరుస్తూ తనచోట్లో కూర్చున్నాడు. అంతలో గోడ గడియారం 'టంగ్'మంది. తల పైకెత్తాడు. అర గంట ఆలస్యంగా వచ్చాడు తను! ఇంతవరకూ తన జీవితంలో యేనాడూ ఆలస్యం కాలేదు! ఇదే మొదటిసారి తప్పు చెయ్యడం!...... ఆఫీసరుగారి గదిలోంచి 'బెల్' వినిపించింది. గాభరాగా వరిగెత్తాడో బవాను. మరుక్షణంలో బైటకు వచ్చి సుదర్శనంతో, "అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నారు!" అని చెప్పాడు. తోటి గుమాస్తాలంతా సానుభూతిగా చూశారు 'పాపం! దురదృష్టవంతు' డన్నట్టు!

ఇప్పుడు ఆఫీసరు గారిని కాస్త పరిచయం చెయ్యాలి!..... ఆయన పేరు ఎమ్. ధర్మరాజు గారు. క్రమ శిక్షణ విషయంలో చాలా గట్టి మనిషి అందువల్ల ఆయనంటే 'గిట్టని వారు' చాల మంది ఉండేవారు! వారందరూ ఆయన్ని చాటుగా 'యమధర్మరాజు'ని పిల్చేవారు. సుదర్శనం మాత్రం అందరూ ఆయన్నలా అనడం చూసి చాల బాధపడేవాడు. అందరికీ సుదర్శనమంటే యెంచేతో చాల గౌరవము! కానీ ఈ విషయంలో మటుకు అతనికి వ్యతిరేకం! ఆఫీసరుగారి నిజాయితీయే యింత పని చేసిందిదని చాలా విచారించేవాడు! అతను మాత్రం యేం చెయ్యగలడు?

సుదర్శనానికి కొద్దిగా భయం వేసింది. రోజూ ముందుగా పిలిపించబడే వ్యక్తి — అందులో ఇటువంటి పరిస్థితిలో— ఎన్నడూ ఆముదం త్రాగిన మొహంతో తప్ప తిరిగి రాడనే సత్యం అందరికీ తెలిసిందే! ఆయన యెప్పుడూ యెవర్ని తిట్టాలా అని యెదురు చూస్తూంటాడని అందరూ అనుకోడం కద్దు!.... .... "ఇవాళ చేసింది కాక, గత రెండు మూడు రోజుల్లో యేదన్నా పొరపాట్లు చేశానా?" అనుకుంటూ ఆఫీసరుగారి గదిలోకి అడుగు పెట్టాడు.

"గుడ్ మార్నింగ్ సర్!" అన్నాడు సుదర్శనం.

"ఆఁ.... గుడ్ మార్నింగ్ మిస్టర్ సుదర్శన్!" అన్నాడాయన చిరునవ్వు చిందిస్తూ.

ఆశ్చర్యపోయాడు సుదర్శనం! ఇది కల్లా

# చేతి పనులు

ఈ క్రిందివన్నీ అతి చౌకగా, సులువుగా, మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు **చేతిపనులు** ఆనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. మీకు ఉపయోగించేవి ఎన్నో ఉన్నాయి.


| పరిమళాలు : | దంత రక్షణ : | రోగ విముక్తికి : |
|---|---|---|
| గులాబి అత్తరు | చిగుళ్ల రక్తం కట్టేవి | శరీర నొప్పులు |
| మల్లెల అత్తరు | దుర్వాసనఆపేవి | బలహీనతకు |
| అన్ని అత్తర్లు | పంటి పోటుకి | గుండె జబ్బుకు |
| అన్ని సెంట్లు | దంతాల గట్టికి | రక్త పోటుకు |
| అగరు నూనె | పౌడర్లు, పేస్టులు | జ్వరం, రొంప |
| తల నూనెలు | **విలాసానికి :** | అతి మూత్రం |
| చలవ నిమ్మనూనె | శరీర తేజస్సుకి | అజీర్ణం |
| గులాబి పన్నీరు | శిరోజాలు పెంచేవి | తల, నడుం నొప్పులు |
| వేస్‌లైన్ | పెదెమల రంగు | మూల శంఖకు |
| అగరువత్తులు | పౌడర్లు, స్నోలు | కడుపు నొప్పికి |
| **ఆరోగ్య పాకాలు :** | వివిధ సబ్బులు | మలబద్ధం |
| ఆకలి పుట్టించేవి | మొటిమలకు | శరీర పుష్టికి |
| వాతపైత్య హారాలు | తామర, శోభికి | విషాలు విరుగుళ్లు |
| రక్త వృద్ధికి | తాంబూల మాత్రలు | తేలు కాటుకు |
| మంచి బలానికి | అయిన్ క్రీంలు | పాము కాటుకు |
| రత్నపురుష | వార్నిషులు | నల్లి, చీమ సింపుకు |
| షర్బత్తులు | దీపావళి సరుకులు | ఇంకా ఎన్నో |

ఈ పైవన్నీ, యింకా ఎన్నో రకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన **ఎ. యస్. మూర్తి**, ఎం ఏ., ధర రూ 3-50. పోస్టు ఖర్చు ఉచితం మీరు అశ్రద్ధచేస్తే మర్చిపోగలరు **దేశసేవ ప్రచురణలు,** ఏలూరు, (ఆంధ్ర)కు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.

SWSTIK



# కొత్త మర్ఫీ



మోడెల్ టియు/టియు 0552
ఆల్‌వేవ్ • 3 బ్యాండ్ • పియానో-కి స్విచ్
ఎసి అండ్ ఎసి/డిసి



**murphy radio**

మర్ఫీ రేడియో మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!

NATIONAL MRI 23963


## కన్నీటి బొట్టు

25—వ పేజీ తరువాయి

చూసి అందులో ఏమీ లోపం లేదని అతణ్ణి పిచ్చాడికింద జమకట్టి అతని మాటలు లెక్క చెయ్యకుండా వెళ్లిపోయారు. కొంతమంది ఎందు కన్నా మంచిదని జాగ్రత్తపడుతూ దాటిపోయారు. అంతవరకూ అతడి మాటలమీద కాస్త నమ్మకముండి వెళ్లకుండా ఆగినవారు కూడా అతడిని హేళనచేసి వెళ్లిపోయారు.

'పుణ్యానికిపోతే పాపం ఎదురయిం' దన్నట్టయింది సుదర్శనానికి. చాల అవమానం పొందినట్టు 'ఫీ' లయ్యాడు. ఎన్నడూ లేనిది హేళనలకు గురి కావడం చాల దుర్భర మనిపించింది .... అందరికీ సహాయం చెయ్యాలనుకునే వారిని ఎవ్వరూ గుర్తించరు. అందర్నీ తను హస్తాల్లో కీలుబొమ్మల్లా చేసుకుని ఆడించా లనుకునే వారిని అందరూ అభిమానించి గౌరవిస్తారు. ఇదే కలియుగపు అమాయక ప్రజలు చేసే మొదటి తప్పు .... అంతటి విచారమూ మాయమై దరహాసం చిందింది.

ఒకవేళ 'మంచికి పోతే చెడు జరిగి' నట్టు స్తంభం తనమీద పడితే ?—అయ్య బాబోయ్. ఇంకేమన్నా ఉందా ? తనను 'నాన్నా' అని పిలిచే వారు ఎవరూ లేకపోవడం చూసి భగవంతుడు "పోనీలే పాపం !" అని జాలితో పాపాయి నివ్వంబోతూ తన ప్రాణాల్నే హరిస్తాడా ? .... అసలు తనెందు కలా అనుకోవాలి ? దయామయుడైన ఆ భగవంతునికి తనమీద కనికరం లేకపోతే ఎందుకు రెండు సంతోష వార్తలను ఒక్కమారుగా విన్పిస్తాడు ?

అసంకల్పితంగా వెనక్కి తిరిగి చూశాడు. అక్కా తమ్ముళ్లు గాబోలు బడి మొగొట్టి యింటి కెడుతున్నట్టున్నారు. ఆ అమ్మాయికి ఏడెనిమిదేళ్లుండవచ్చు. అబ్బాయి రెండు మూడేళ్ల చిన్నవాడిలా కన్పిస్తున్నాడు. ఇద్దరూ చూడ ముచ్చటగా ఉన్నారు. ఆ చిన్నపిల్లలను చూడగానే తన 'కర్తవ్యం' సంగతి మరిచిపోయాడు సుదర్శనం. ఎందుకనో వారినోమాటు పల్కరించా లన్పించింది ... కాని వారు తనను దాటిపోతున్నా నిశ్చలంగా చూస్తుండిపోయాడు వారి వైపు నోరు మెదల్పకుండా.

ఉధృతంగా ఒక గాలి కెరటం వీచింది—వారు సరిగ్గా ఆ దీపపు స్తంభం క్రింద ఉన్న క్షణాన. ఇద్దరూ అక్కడే ఆగిపోయారు. ఆ అమ్మాయి గట్టిగా కళ్లు మూసుకుని తన తమ్ముణ్ణి పట్టుకుంది. ఆ అబ్బాయి భయంతో అక్కను గట్టిగా కౌగలించుకున్నాడు.

సుదర్శనం వారికేసి చూస్తుండగా దీపపు

స్తంభం గురించే జ్ఞాపకం వచ్చింది. 'హాకీ!' అని గట్టిగా ఎలుగెత్తి అరిచాడు. కానీ, ఆ అరపును గాలి మింగేసింది మధ్యలోనే. భయంకరమైన చిత్రం అతడి మదిలో మెదిలింది. గాలి కెరటం తాకిడికి ఆ స్తంభం మరింత ఎక్కువగా వూగ సాగింది. వారిని రక్షించాలని ముందు కడుగు వేసి, తన కుడిచేత్తో కౌగలించుకొని ఉన్న ఆ ఇద్దరు జీవుల్ని విసురుగా ఇవతలకు లాగాడు. స్తంభం, గరిమనాభి తప్పింది మరు క్షణంలో!

అబ్బాయి క్రింద పడిపోయాడా బలమైన విసురుకు. ఏడుస్తూ లేచి నిలబడి, నేల కొరిగిన ఆ స్తంభంవైపు అబ్బురంగా చూసి, తన 'ఆరున్నొకటవ రాగం' పూర్తిగా మరచిపోయాడు. ఆ అమ్మాయి సంఘటనను, సందర్భాన్ని అర్థం చేసుకో గలిగిందేమో సుదర్శనం వైపు కృతజ్ఞతతో నిండిన బెదిరిన కళ్లతో చూసింది. చాల వేగంగా కొట్టుకుంటున్న సుదర్శనం గుండె క్రమంగా వేగం తగ్గి 'నార్మల్'కు వచ్చింది. ఆ చిన్నపిల్లలన్నా తన నర్థం చేసుకోగల్గారని అతని హృదయాంతరాళం ఆనందంతో, సంతృప్తితో నిండిపోయింది.

"మీ యిల్లెక్కడ పాపా?" అని అడిగాడు. 'ఫలాని చోట' అని గుర్తు చెప్పిందా అమ్మాయి. తమ ఆఫీసరుగారింటి పరిసరాల్లోనని గుర్తించి "అక్కడ ఎమ్. ధర్మరాజుగారని ఉన్నా రొకాయన! తెలుసా?" అని అనుకోకుండానే అడిగాడు.

గట్టిగా నవ్వేసిందా అమ్మాయి- అది చూచి కాబోలు అబ్బాయి కూడా శృతి కలిపాడు. సుదర్శనాని కేమీ అర్థంకాలేదు—"ఆయనే మా తాతయ్య! .... మా అమ్మ నాన్న!" అనేదాక.

అదే! ఆఫీసరుగారి తాలూకే నన్నమాట! 'ఆఫీసరుగారి ఋణం ఎలా తీర్చుకోవాలా' అని ఆలోచిస్తూ తనకు తెలీకుండానే తీర్చుకొన్నాడన్న మాట! శూన్యంలోకి చూస్తూ తృప్తిగా చిరునవ్వు చిందిస్తున్న సుదర్శనంతో "వస్తామండీ!" అన్నా రిద్దరూ గౌరవంగా.

ఆపిల్ల లిద్దరూ ఇంటిదారి పట్టారు. వారు కనుమరుగైందాకా అటే చూస్తూ నిలబడ్డాడు. మధ్యలో వారు కూడా ఒకటి రెండుసార్లు వెనక్కి తిరిగి అతనికేసి చూసి నవ్వారు. వారి మీద అతనికి, అతని మీద వారికి ఏదో ఆప్యాయత ఏర్పడింది .... వారు దూరమైం తర్వాత గడియారంకేసి చూశాడు పదకొండు గంటల నలభై నిముషా లయింది. కానీ యెండ మాత్రం వేళకు తగ్గట్టు లేదు. భూలోకంలో జరిగే వింతలూ విశేషాలు వీక్షించా లన్నట్టుగా సాగుతున్నాయి. మందగమనంతో చాల కొద్దిగా ఉన్న మేఘ శకలాలు.

ఇవేళ ఎంత సుదినం! తన డైరీలో రంగులతో చిందులాడుతున్న రోజు! ఇటువంటి దినమే కనీసం ఇంకా ఒక్కటైనా కన్పిస్తుందా తన శేష జీవితంలో?

కొంతమంది ప్రాణాల్ని కాపాడడానికి ప్రయత్నించాడు తను. అంతేచాలు! వారు చనిపోతే మాత్రం ఏమయింది? .... వారికింకా భూమ్మీద నూకలున్నాయి కాబోలు బ్రతికారు! అంతేకాని తను చేసిన ప్రయత్నంవల్ల కాదుగా? .... అయినా తన కర్తవ్యం తను నిర్వర్తించాడు! చివరికి పాల బుగ్గల పసికందుల్నిద్దర్నీ రక్షించ గల్గాడు! వాళ్లిద్దరూ యింటికి వెళ్లి, తను వారిని రక్షించిన విషయం తెలియపరుస్తారు. ఆయన హడావుడిగా తన ఇంటికి వచ్చి కృతజ్ఞత తెల్పు .... ఛీ ఛీ! ఎంత నీచంగా ఆలోచిస్తున్నాడు తను! వారివలన ఏదో ఆశించి ఉపకారం చేసినట్లవుతుంది! కానీ నిజంగా తనకే ఉద్దేశమూ లేదు. 'మీ ఋణం నేను తీర్చేసుకున్నాను!' అన్నట్లవుతుంది.... ఆ పిల్లలీ విషయాన్ని ఇంట్లో చెప్పకుండా ఉంటే... అదే చాలు—తనకు కావలసిం దతే! పొగడ్త కాదు తనకు ప్రతిఫలం! ప్రతిఫలాపేక్షతో కాదు తని కర్తవ్యభావం వహించింది! గుప్తంగా ఉంచాలి విషయం! .... అయినా వారికి తన పేరు చెప్పలేదుగా! వా రేమని చెబుతారు? ....

సందు మలుపు తిరిగాడు. ఆ యిరుకైన వీధి చివరకు వెళ్లి కుడివైపుకు తిరిగి ఓ పది గజాలు నడిస్తే సుదర్శనం ఇల్లు వస్తుంది నాలు గడుగులు వేశాడు ఎదురుగా ఒక లారీ చాల వేగంగా వస్తోంది. డ్రైవరు తప్ప త్రాగినట్లున్నాడు! లేకపోతే ఆ ఇరుకు వీధిలో అంత వేగాన్నందుకుంటాడా? చాల ప్రక్కకు తప్పుకొని ఒక ఇంటి గోడ నానుకున్నాడు సుదర్శనం. ఆ వేగాన్ని చూసేక గట్టిగా కళ్లు మూసుకున్నాడు. అంతే! అదే చివరిసారి కళ్లు మూయడం! ఆ మూసిన కన్ను లిక తెరువలేదు .... వేగంగా వస్తున్న లారీ స్టీరింగ్ తప్పి గోడను గుద్దుకుంది. ఆ గోడకు లారీకీ మధ్య సుదర్శనం .... .... లారీ ఆగిపోయింది. గోడ కూలిపోయింది. సుదర్శనం ప్రాణం వాయువైంది.

జనం చాలమంది ప్రోగయ్యారు. అందులో ఓ పిచ్చాడు చోద్యంగా నవ్వుతూ "ఆ బ్రహ్మయ్య నిద్రమత్తులో తూగుతూ అడ్డంగా గీచిన గీత..." అని ఏదో చెప్పబోయి అర్ధోక్తిలో మానేసి గట్టిగా నవ్వాడు మళ్లీ ......

భూలోకంలో జరిగే వింతల్ని విశేషాల్ని చూడాలని వచ్చిన మేఘ శకలాలు ఆ విపరీతాన్ని, దారుణాన్ని చూసేక చాటుగా కన్నీటిబొట్లు రాలుస్తూ నిష్క్రమించాయి .... ★

**RATNAM'S N-OIL**
(పై పూతకు మాత్రమే)
అంగపరములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/-లు వి. పి. 1-50. కావలసినవారు ఎడ్రెస్సు పంపేది ఇంటులో స్పెషల్ రకం అర్ధంటు గుణము రూ. 25-0-0 లు వి. పి రూ. 2-00.
డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904
మలకపేట బిల్డింగ్స్, అజంపూరా మార్కెట్ వద్ద
హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

**ఏజంట్లు కావలెను**
ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను 14" × 20" సైజు క్యాలెండర్లు 1000 కి నెల రు. 275/– పంపి కమీషన్
వ్రాయండి
ELITE CALENDAR Co.,
P. B. 1927, MADRAS-1.

**నెర్వోటాల్**
నరముల బలహీనతకును, శక్తి పోటుకును రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ. సీసా 5–75, పోస్టేజి 1–75.
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2.

పండిత డి గోపాలాచార్యులవారి
**జీవామృతం**
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17